నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 17, మే 2024 | పేజీలు: 04




# అయ్యా సార్..
## రోడ్డు ఆక్రమనకు గురవుతోంది..

- ఫిర్యాదు చేసినా పట్టించుకోని మున్సిపల్ కమిషనర్
- అచ్చంపేటలో విలువైన ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయి?
- వెంకటేశ్వర కాలనీ 20ఫీట్ల రోడ్డు అక్రమానికి గురవుతుంది: కాలనీవాసుల ఆరోపణ

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ మే 16:

అయ్యా మహాప్రభు.. సారు మా కాలనీలా వైపు ఒక్కసారి కన్నెత్తి చూడండి విలువైన ప్రభుత్వ భూములు, ఆస్తులు అక్రమాలకు గురవుతున్నాయి అని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అచ్చంపేట పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న రోడ్డు వెంట అల్లం పల్లి శ్రీనివాసులుకు ఉంచుకొని రోడ్డు పక్కన ఉన్న తన సొంత స్థలంగా 3పీట్లు రోడ్డు బయటకి వచ్చి సెప్టిక్ ట్యాంక్ నిర్మాణ పనులు, ఇంట్లోకి వెళ్లే మెట్లతో పాటు చుట్టూ ఫినిషింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాడని మిగతా 2లో..

# ఇప్పకుంట చెరువులో నల్లమట్టినీ..
## తోడేస్తున్నారు



- చెరువులో మట్టిని మాయం చేస్తున్నారు
- మట్టి కోసం భారీ చెట్లను లెక్కచేయకుండా నేలమట్టం చేస్తున్న వైనం..
- అధికారుల కళ్ళు కప్పి పంట పొలాల పేరిట నల్లమట్టి తరలిస్తున్న మాఫియా..
- విలేకర్లు నల్లమట్టిపై ప్రశ్నిస్తే దమ్ముంటే రాసుకో.. ఏం చేసుకుంటావో చేసుకో..

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి పోకస్‌న్యూస్)-మే 16:

**కొంతమంది అక్రమంగా సంపాదించే** మాఫియా అనతి కాలంలో కోట్లకు అడగలించాలని దురుద్దేశంతో ప్రధాన చెరువులను లెక్క చేయకుండా తమ ఇష్టానుసారంగా బలమైన వృక్షాలను నేలమట్టం చేస్తూ, 6 ఫీట్ల లోతు తీస్తూ నల్ల మట్టిని అక్రమ దళారి మాఫియా సొమ్ము చేసుకుంటున్నారని జిల్లా వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మిగతా 2లో..



## పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్యే కష్టం ఫలించేనా?

- కాంగ్రెస్‌కు 50వేల మెజారిటీ దక్కేనా?
- వనపర్తి నుంచి ఎమ్మెల్యే చెప్పిన మెజారిటీ వచ్చేనా?
- ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే ప్రకటనపై సర్వత్రా చర్చ!

2లో..











# ఇప్పకుంట చెరువులో నల్లమట్టినీ తోడేస్తున్నరు

(మొదటిపేజీ తరువాయి..)


నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండల పరిధిలోని ఇప్పకుంట గ్రామ సమీపంలో ఉన్న ఓ ప్రధాన కుంట చెరువు నుండి టిప్పర్లతో వందలాది ట్రిప్పులు నల్ల మట్టిని తరలిస్తూ కాసుల వర్షం కురిపించుకుంటున్నారని గ్రామస్తులు క్షేత్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. నల్లమాట్టి తరలించడంతో పాటు చెరువులో ఉన్న భారీ చెట్లను తొలగిస్తూ తన స్వలాభాల కోసం మట్టిని తరలించేందుకు చెట్లను నేలమట్టం చేస్తున్నారు. ఇప్పకుంట చెరువులో పది రోజుల నుండి ఇష్టానుసారంగా ఆ గ్రామానికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు తన సొంత వాహనాల ద్వారా నల్ల మట్టిని తరలిస్తున్నరని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారుల నుండి ఎలాంటి పర్మిషన్లు లేకుండా నల్ల మట్టిని తరలిస్తుండడం పై ఆయా గ్రామాల ప్రజలు ఇదేంటి అని చర్చించుకుంటున్నారు. కొంతమంది విలేకర్లు నల్ల మట్టినీ తరలిస్తున్న విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి వెళ్లి నల్ల మట్టిని తరలిస్తున్న వారిని ఫోన్ ద్వారా అడగగా ఏం రాసుకుంటారో రాసుకో. మీ మీకు దమ్ముంటే ఏం చేసుకుంటారో చేసుకో అంటూ.. తన అధికార బలం చూయిస్తూ మాట్లాడడం జరిగింది. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులకు ఏమాత్రం తెలువకపోవడం గమనర్వంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమంగా నల్ల మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటూ, భారీ చెట్లను నీలమట్టం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సంబంధిత డీఈని వివరణ కోరగా.. ఇట్టి విషయంపై సంబంధిత డీఈ మనిక్ ప్రభువును ఫోన్ ద్వారా వివరణ కోరగా.. నల్లమట్టి తరలిస్తున్న విషయం మా దృష్టికి ఇంత వరకు రాలేదని, నల్లమట్టి తరలింపు పై ఎవరికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని నేటి ఫోకస్ న్యూస్‌తో గురువార తెలిపారు. శుక్రవారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని నల్ల మట్టి తరలిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటమని తెలిపారు.









# అయ్యా సార్.. రోడ్డు ఆక్రమనకు గురవుతోంది..

(మొదటిపేజీ తరువాయి..)

కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. తన ఇంటి నిర్మాణ పనులు పూర్తి అయిన తర్వాత దాదాపు మూడు పిట్లు బయటకి వచ్చి బహబాటంగా నిర్మాణం చేపడుతున్నాడనీ కాలనీవాసులు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. తన పరిధి దాటి రోడ్డు మార్గంలో ఉన్న స్థలాన్ని ఆధీనంలోకి తీసుకొని పనులు చేపడుతుండడంపై ఇంటి పక్కల ఉన్న బాధితులు శైలజ, వెంకటేష్, ఉమాదేవిలు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. గత నెల ఏప్రిల్ 06, 04, 2024 రోజున మున్సిపల్ కార్యాలయంలో వెంకటేశ్వర కాలనీలో ప్రధాన రోడ్డుపై పనులు చేపడుతున్న విషయంపై ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితులు తెలిపారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలోని 20 వార్డులలో అక్కడక్కడ ప్రభుత్వ విలువైన భూములు, ఇళ్ల స్థలాలు కబ్జాలకు గురవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంకటేశ్వర కాలనీ రోడ్డు 20 ఫీట్ల




ఉండగా అందులో అక్రమంగా తన ఇల్లును నిర్మించుకొని రోడ్డు మార్గంలో మూడు ఫీట్ల దూరం లోకి వచ్చి తన సొంత స్థలం అన్నట్లుగా సెప్టిక్ ట్యాంక్ నిర్మించడంపై కాలనీవాసులు తీవ్రస్థాయిలో అగ్రహం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన నేటి వరకు ఎవరు పట్టించుకోకపోవడంపై కాలనీవాసులు తీవ్ర స్థాయిలో సంబంధిత అధికారులపై మండిపడుతున్నారు. ధనం ఉన్న వ్యక్తులకు వత్తాసు పలుకుతున్న మున్సిపల్ శాఖ వారు పేదోడికి గురైన వారికి ఎం న్యాయం చేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. ఇట్టి విషయంపై సంబంధిత జిల్లా అధికారులు స్పందించి అక్రమంగా నిర్మాణం చేపడుతున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని కాలనీవాసులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

**మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ వివరణ కోరగా..**

వెంకటేశ్వర కారులో ప్రధాన రోడ్డు మార్గం వెంట పనులు చేపడుతున్న విషయంపై ఫిర్యాదు రావడం జరిగింది వాస్తవమెనని తెలిపారు. మొన్న పార్లమెంటు ఎన్నికలు ఉన్నందున కొంత ఆలస్యం జరిగిన విషయం వాస్తవం అన్నారు. గురువారం పట్టణ ప్లానింగ్ అధికారికి పనులు ఆపేయాలని చెప్పడం జరిగిందని తెలిపారు. పనులు చేపడితే వారిపై చర్యలు తీసుకుంటామని నేటి ఫోకస్ న్యూస్ తో గురువారం కమిషనర్ తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్యే కష్టం ఫలించేనా?

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్-(జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి)

వనపర్తి నియోజకవర్గం నుండి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి 50నుండి 60వేల మెజారిటీ దక్కుతుందా? దక్కదా.? అసలు ఎంత మెజారిటీ వస్తుంది.? కాంగ్రెస్సే ముందంజలో ఉంటుందా? బిజెపి నే పై చేయి సాధిస్తుందా అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో తలెత్తుతున్నాయి. ఎమ్మెల్యే మేఘారెడ్డి నాగర్ కర్నూల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ఎన్నికల ప్రచారానికి వచ్చిన ప్రతి సందర్భంలో తనకు వచ్చిన మెజారిటీ కంటే ఐదు నుంచి పదివేల పైచిలుకు అధికంగా సాధిస్తామని అందుకు కృషి చేస్తున్నామని ఘంటాపదంగా చెప్పుకొచ్చారు. ఈనెల 13న ఎన్నికలు ముగిసిన తర్వాత వనపర్తి నియోజకవర్గం నుండి 50 నుంచి 60 వేల మెజారిటీ వస్తుందని విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ధీమా వ్యక్తం చేశారు. కాగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంపై ఉన్న పదేళ్ళ వ్యతిరేకత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై పార్టీ కార్యకర్తల్లో ఉన్న ప్రతికూలత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డికి ఈ దఫా అవకాశం ఇవ్వద్దని హఠావో బ్యాచ్ చేసిన ఆందోళనలతో పాటుగా కాంగ్రెస్ గాలి బలంగా వీయడంతో క్షేత్రస్థాయిలో 50 శాతం మేర ప్రచారం నిర్వహించకపోయినా స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి కాంగ్రెస్ వైపు నిలిచిన సంగతి సామాన్య ప్రజల నుంచి రాజకీయ ఉద్దండుల వరకు తెలిసిందే.

**ప్రజా బలాన్ని తన బలమనుకుంటారా?**

క్షేత్రస్థాయిలో నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో కొత్త, పాత కాంగ్రెస్ నాయకుల మధ్య ఏమాత్రం సమన్వయం లేకపోయినా ప్రజల మనసులో హస్తానికి అవకాశం ఇవ్వాలనే ప్రజా బలంతో మేఘారెడ్డి ఊహించని రీతిలో 25 వేల మెజారిటీ పైచిలుకు విజయం సాధించారు. ప్రజా బలంతో పాటు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో గెలిచిన ఎమ్మెల్యే మేఘ రెడ్డి పూర్తిగా తన కార్యాచరణ వల్లే గెలిచినట్లుగా చెప్పుకుంటూ ఉండడం రాజకీయ వర్గాలనే కాదు సామాన్య ప్రజలను ఆలోచింపజేస్తున్న ప్రశ్న. ప్రజా బలాన్ని ఎమ్మెల్యే తన బలంగా అనుకుంటున్నారని రాజకీయ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఈ క్రమంలో పూర్తిగా నియోజకవర్గంలో పట్టు సాధించినట్లుగా తన వల్ల 50వేల పైచిలుకు మెజారిటీ వస్తుందని చెప్పడం ఎమ్మెల్యే పనితీరుకు అగ్ని పరీక్షగా మారనుంది. ఎమ్మెల్యే చెప్పినట్లుగా మెజారిటీ వస్తే రాజకీయ ఆరోపణలకు ధీటుగా తన బలమే ప్రజా బలమని చెప్పుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. అప్పుడు ఆరోపించిన రాజకీయ పక్షాలన్నీ నోటికి తాళం వేసుకుంటాయి. ఎమ్మెల్యే చెప్పినట్లుగా మెజారిటీ రాని పక్షంలో ఎమ్మెల్యే ఏ స్థాయిలో ప్రజలకు మమేకమయ్యాడో, అవ్వలేదో స్పష్టం కానుందని మేధావి వర్గం విశ్లేషిస్తోంది.



# వసతి గృహా విద్యార్థులను అభినందించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

షెడ్యూల్డు కులాల వసతి గృహాల్లో చదువుకుంటూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను గురువారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో ఘనంగా సన్మానించి అభినందించారు. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కొనసాగించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు ఉద్బోధ చేశారు. కార్యక్రమంలో షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి నుషిత, ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.



## డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ
# కృషి చేయాలి

- జిల్లా వైద్యాధికారి జయచంద్ర మోహన్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ నివారణ దినం సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి దరి చేరకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో ఎలాంటి నీరు నిల్వ గానీ, కొబ్బరి చిప్పలు గానీ, పాత టైర్లు గానీ లేకుండా చూసుకోవాలని సూచించారు. కూలర్లు వాడే వారు ఎప్పటికప్పుడు అందులో నీటిని మారుస్తూ శుభ్ర పరచుకోవాలని చెప్పారు. పగటి పూట కుట్టే దోమల వల్ల డెంగ్యూ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందని జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ప్రమాదం ఉండదని తెలిపారు. ఎవరికైనా జ్వరం వస్తే ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఆస్పత్రి కి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ శ్రీనివాసులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికలు ముగియగానే
# కాంగ్రెస్ మోసం బట్టబయలు

- దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వకపోవడం అన్యాయం
- అంబేద్కర్ చౌక్‌లో బిఆర్ఎస్ నాయకుల నిరసన

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ఎన్నికలు ముగియగానే కాంగ్రెస్ మోసం బట్టబయలైందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ మోసాలకు వ్యతిరేకంగా అంబేద్కర్ చౌక్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలతోపాటు రైతుల ధాన్యానికి 500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు సన్న రకాలకు మాత్రమే బోనస్ చెల్లిస్తామనడం రైతులను మోసం చేసినట్లేనని ఆరోపించారు. రైతులు అధికంగా దొడ్డు ధాన్యాన్ని పండిస్తారని అలాంటి ధాన్యానికి మద్దతుగా 500 బోనస్ చెల్లించాల్సింది పోయి ప్రభుత్వం తప్పించుకునే ధోరణిలో వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇప్పటికే రైతులకు రుణమాఫీ రైతుబంధు రైతు బీమా వంటి పథకాలు ఇవ్వకుండా హరిగోస పెడుతూ మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు సన్నధాన్యానికి మద్దతు ధర చెల్లిస్తామనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో ఉచిత బస్సు తప్ప ఏ ఒక్క పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని తప్పు పట్టారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గింజను మద్దతు ధరతో కొని 500 బోనస్ ఇవ్వాలని లేని పక్షంలో రైతుల మద్దతుతో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మీడియా అధికార ప్రతినిధి నందిమల్ల అశోక్ మండల నాయకులు రఘు వర్ధన్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి సేనాపతి కౌన్సిలర్స్ బండారు కృష్ణ నాగన్న యాదవ్ కంచె రవి నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి స్టార్ రహీం డానియల్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# అక్షర వాగ్దేవి విద్యార్థులు అదుర్స్

- వచ్చే విద్య సంవత్సరంలో టాప్ టెన్‌లో అక్షర వాగ్దేవి పాఠశాల ఉంటుంది
- పాఠశాల వైస్ చైర్మన్ పి.ఎల్ శ్రీనివాస్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

వచ్చే విద్యా సంవత్సరంలో జంటనగరాలలో 10వ తరగతి ఫలితాలు సాధించడంలో అక్షర వాగ్దేవి పాఠశాల 10వ స్థానంలో ఉంటుందని, అక్షర వాగ్దావి ఇంటర్నేషనల్ స్కూల్, ఫౌండర్, వైస్ చైర్మన్ పి.ఎల్ శ్రీనివాస్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్ లో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులను, పాఠశాల సిబ్బందితో కలిసి, శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పి.ఎల్ శ్రీనివాస్ మాట్లాడుతూ... స్థాపించిన అనతి కాలంలోనే అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్ అత్యధిక ఫలితాలను సాధిస్తూ ముందు స్థాయిలో ఉందన్నారు. లాభాపేక్ష లేకుండా, వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో ముం దుకు వెళు న్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీ సువాన్, హాసిని, రాజేశ్వరి తదితర విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ప్రతిభా కనబరిచిన వారికి అభినందనలు తెలిపి, ప్రోత్సాహక బహుమతులు అందజే శారు. ఈ కార్యక్రమంలో సుశీల్ రామ్, చరణ్ సింగ్ తదితరులు పాల్గొని ప్రిన్సిపాల్ చేసిన సేవలను విద్యార్థుల చేసిన సేవలు మేనేజ్మెంట్ చేసిన సేవను అభినందించారు. సబ్జెక్ట్ టాపర్స్ శ్రీ సువాన్, మహి డిజైన్, పగడాల రసజ్ఞా, దేవాన్య, హాసిని, సుబ్రమ ణ్యలను పి.ఎల్ అభినందించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల పల్లవి మోడల్ డైరెక్టర్ సుశీల్ కుమార్, ప్రిన్సిపాల్ వనజ, వైస్ ప్రిన్సిపాల్ రచన సింగ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు
# రైతుల కోసం పోరాటం





**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 16:** కాంగ్రెస్ సర్కార్ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్త నిరసనగా బి.ఆర్.ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రివర్యులు కే.సీ.ఆర్ పిలుపునివ్వగా, ఈ రోజు మిర్యాలగూడ పట్టణం, రెడ్డి కాలనీలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం నందు మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ ఛైర్మన్, మాజీ ఎం.ఎల్.ఏ తిప్పన విజయసింహ రెడ్డి, బి.ఆర్.ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని, అదికారం కోసం రైతాంగాన్ని మోసం చేసి, మరొక సారి రైతాంగాన్ని మభ్య పెట్టి, ప్రభుత్వాన్ని దీనా స్థితిలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడపడం కడు శోచనీయం అని రైతే రాజు అని రైతుని మోసం చేసి, మరొక్క సారి ఆత్మహత్యల తెలంగాణగా మార్చాలని చూస్తున్నారన్నారు. అనంతరం అన్నీ రకాల వడ్లకు 500 బోనస్ ప్రకటించి, రైతాంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని మన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఇట్టి నిరసనలో నల్లగొండ జిల్లా డీ.సీ.ఎంస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం, పట్టణ మహిళా విభాగం అద్యక్షురాలు పెండ్యాల పద్మ, వైస్ ఎం.పి.పి అమరావతి సైదులు, వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్ వైస్ ఛైర్మన్లు చిట్టిబాబు నాయక్, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, కొ ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, మండల పార్టీ అద్యక్షులు పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాక్స్ మాజీ ఛైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బి.ఆర్.ఎస్ నాయకులు కరీం, పునాటి లక్ష్మీ నారాయణ, తలకోన శ్రీధర్ రెడ్డి, సాదినేని శ్రీనివాస్, చాంద్ పాషా, మన్నెం శ్రీనివాస్ రెడ్డి, పశ్య శ్రీనివాస్ రెడ్డి, అంజన్ రాజు, గుడిసె దుర్గా ప్రసాద్, ఘంట శ్రవణ్ రెడ్డి, కార్మిక విభాగ అద్యక్షులు అంజయ్య, కోదాటి రమా, పట్టణ వార్డ్ అద్యక్ష, కార్యదర్శులు, ఎం.పి.టి.సిలు మాజీసర్పంచ్లు, మరియు బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సదాసిపేటలో ఎంఆర్ఎఫ్ కార్మిక పోరాట సమితి తొమ్మిదవ వార్షికోత్సవం

**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ ప్రతినిధి బామిని రఘుపతి**

సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణంలో ఈరోజు బొంబాయి టాకీస్ నందు 9వ వార్షికోత్సవాన్ని అధ్యక్షులు కొత్తగొల్ల చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గడిల రామ్ రెడ్డి గారు మరియు ఎక్స్ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ గారు మరియు సదాశివపేట్ మండల్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దస్తూరి విట్టల్ మరియు ఎక్స్ సర్పంచ్ భాగే రామిరెడ్డి గారు మైనార్టీ నాయకులు సజ్జి గారు మరియు మంజీరా జిల్లా సమైక్య అధ్యక్షులు పృథ్వీరాజ్ గారు మరి %ఖూా% జనరల్ సెక్రెటరీ బోనకుర్తి మల్లేశం గారు వారు %ఖూా% కార్యవర్గ సభ్యులు మరియు కార్యకర్తలు మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. నారాయణ శివరాం విష్ణు విఠల్ కృష్ణ అంజయ్య జనార్ధన్ సుబుత్ రెడ్డి రాచయ్య స్వామి సుధాకుమార్ స్వామి కిరణ్ శీను బ్రహ్మయ్య సుధాకర్ రెడ్డి దామోదర్ కలీల్ భాషా రియాజ్ నజీర్ అనిల్ చంద్రశేఖర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం..



**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 16:** మిర్యాలగూడ పట్టణంలోనీ హౌసింగ్ బోర్డు యస్.పి కన్వెన్షన్ నందు మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల మ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఈ సందర్భంగా మ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గత 10 సంవత్సరాలుగా బి.ఆర్.యస్ ప్రభుత్వాన్ని నిత్యం ఎండగడుతూ ప్రజల పక్షాన తన గళం విప్పుతూ ప్రజల గోతుకగా పోరాడాడు. కాబట్టి మన పట్టభద్రులు అందరూ తమ మొదటి ప్రాధాన్య ఓటు తీన్మార్ మల్లన్నకి వేసి వారికి అఖండ విజయాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరూ తీసుకోవాన్నారు. అనంతరం అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పట్టభద్రులు ఇచ్చిన విన్నపాలను చదువుతూ ప్రభుత్వ శాఖల అన్నిట్లో కాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయిస్తానని జీ.డీ నెంబర్ 317లో జరిగిన పొరపాట్లను సరిచేసి బదిలీ అయిన ఉద్యోగ ఉపాధ్యాయులను వెంటనే వారు కోరుకున్న ప్రదేశాలకు ప్రాధాన్యతను బట్టి బదిలీ చేయిస్తానని. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దీకరించేలా ప్రయత్నం చేస్తాను. పెండింగ్ లో ఉన్న 4 డి.ఏ లను వెంటనే రిలీజ్ కొరకు జీవో జారీ చేసేలా కృషి చేస్తాను. ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్స్‌ని వెంటనే రిలీజ్ చేసి వారి వారి బ్యాంకు ఖాతాలో జమ చేయిస్తానని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రమోషన్స్ మరియు బదిలీలు వెంటనే చేపట్టేలా కృషి చేస్తాను. క్యాష్ లెస్ హెల్త్ కార్డులను జారీ చేసి అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో చికిత్స అమలు అయ్యేట్లు జీవో రిలీజ్ అయ్యేలా ప్రయత్నిస్తాను. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకారం ఖాళీలను గుర్తించి వెంటనే భర్తీ అయ్యేలా చూస్తాను. పెన్షనర్స్ కి సంబంధించిన కమిటేషన్ 15 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాలకు కుదించెందుకు కృషి చేస్తాను. 50% ఫిట్మెంట్ తో పి.ఆర్.సి ని వెంటనే అమలుకి కృషి చేస్తానని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 90% పోలింగ్ అయ్యేలా పనిచేయాలని కోరారు. అలాగే ఇంత ప్రజా ధారణ ఉన్న నాయకుణ్ణి, ఇంత క్రమశిక్షణతో సమావేశం ఏర్పాటు చేసిన నాయకుణ్ణి ఒక్క బి.యల్.ఆర్ నే చూశాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## ఆదర్శ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షల వెల్లువ..

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, జంపన ప్రతాప్ విద్యావతి దంపతుల 42వ పెళ్లిరోజు మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పెళ్లిరోజు సందర్భముగా న్యూ సిటీ కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, బాపూజీనగర్ లోని శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనంతో దీవించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. జంపన ప్రతాప్ దంపతులకు పార్టీలకు అతీతంగా, పలువురు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. అవధులు లేని అనురాగాలతో ఈ అనుబంధం ఇంకా వందేళ్లు కొనసాగాలని, ఎంతోమంది వీరిని ఆదర్శంగా తీసుకోవాలని కోరుతూ, పలువురు నేతలు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.





